# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 27 పేజీలు - 6 శనివారం 21 డిసెంబర్ 2024


## రాహుల్‌పై కేసు.. క్రైం బ్రాంచ్‌కు బదిలీ



**తొలి అక్షరం/ఢిల్లీ:** పార్లమెంటులో గురువారం జరిగిన కొట్లాటలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేసు నమోదు అయింది. రాహుల్ తోసేయడం వల్లనే బీజేపీ ఎంపీ గాయపడ్డారని పార్లమెంట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. కాగా, ఇప్పుడు ఈ కేసు ఢిల్లీ క్రైం బ్రాంచ్‌కు ట్రాన్స్‌ఫర్ అయింది. రాహుల్ గాంధీపై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారణ చేపట్టారు.



## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'

### హాజరైన గవర్నర్ వర్మ, సీఎం రేవంత్, మంత్రులు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం కార్యక్రమం నిర్వహించారు. ఈ తేనీటి విందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులందరినీ రాష్ట్రపతి ముర్ము ఆప్యాయంగా పలకరించారు.



## ధరణి దోపిడికి భూ భారతితో చెక్: రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** అసలు ధరణిని ముందు కనిపెట్టింది కేసీఆర్ కాదని, 2010లోనే ఒరిస్సాలో ఈ-ధరణి తీసుకొచ్చారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ సభ్యులు సభలో చర్చను పక్కదారి పట్టించేలా చూస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో నేడు జరిగిన భూ భారతి బిల్లు చర్చలో ఆయన మాట్లాడుతూ.. సభా మర్యాదలకు ఉల్లంఘన కలిగించి సభాపతి పైనే దాడి చేస్తామన్న ధోరణిలో బిఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మర్యాద లేకుండా స్పీకర్‌పైనే పేపర్లు విసిరేశారని మండిపడ్డారు. చర్యలు తీసుకునే పరిస్థితులు వచ్చినా స్పీకర్ ఓపికతో వ్యవహరించారని అన్నారు. భూముల కోసం ఎంతో మంది యోధులు త్యాగాలు చేశారు. అధికారం, అహంకారంతో కొంతమంది ఆధిపత్యం కోసం దాడులు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటం చేశారని గుర్తుచేశారు. భూమి కోసం సకల జనులు పోరాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. చట్టాలతో యజమానుల హక్కులను కాపాడుకుంటూ వస్తున్నట్లు ప్రకటించారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను పీవీ నరసింహా రావు తీసుకొచ్చారన్నారు. ఇందిరా హయాంలో అసైన్‌మెంట్ భూముల పంపిణీ జరిగిందని వివరించారు. యూపీఏ హయాంలోనే భూభారతి పేరుతో దేశవ్యాప్తంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు. నిజామాబాద్‌లో పైలెట్ ప్రాజెక్ట్ శ్రీకారం చుట్టారని సీఎం అన్నారు. తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేది కూడా భూమి అన్నారు.కానీ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి మాత్రం రైతులను వారి భూములకు దూరం చేసిందన్నారు. ధరణి వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చాక అనేక అక్రమాలు జరిగాయి అన్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడే దేశాల్లోని సంస్థ చేతికి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారని అన్నారు సీఎం రేవంత్. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జిన్ హైలాండ్స్ వంటి దేశాలకు రైతుల సమాచారం వెళ్లిందని తెలిపారు.

వివరాలు 2లో

## అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ


2లో

## హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**తొలి అక్షరం/హరియాణా, డిసెంబర్ 20:** ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా (89) శుక్రవారం కన్నుమూశారు. గురువారం రాత్రి ఆయనకు గుండె పోటురాగా, ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ఆయనను వైద్యులు రక్షించలేకపోయారని పార్టీ అధికార ప్రతినిధి తెలిపారు.మాజీ ఉపప్రధాని దేవీలాల్ కుమారుడైన ఓం ప్రకాశ్ చౌతాలా హరియాణాకు ఐదు సార్లు (1989 నుంచి 2005 వరకు) ముఖ్యమంత్రిగా పనిచేశారు. హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్



చౌతాలా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. "చౌతాలా చాలా ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పని చేశారు. తన తండ్రి దేవీ లాల్ పనులను

వివరాలు 2లో

## ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

- న్యాయపరంగానే అన్నీ ఎదుర్కొంటాం : కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి



ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ

వివరాలు 2లో

## ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమే

- అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయి
- తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
- కేటీఆర్ పై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** ఫార్ములా ఈ-రేస్ కేసులో తాను కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడంపై రియాక్ట్ అయ్యారు టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్. ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయన్నారు. తనకు తానే కేటీఆర్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక అక్రమ కేసు ఎలా అవుతుందని సూటిగా ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున కోర్టులో తేల్చుకోవాలని సూచన చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఈ-రేస్‌లో హెచ్ఎండీఏ భాగస్వామ్యం కాకపోయినా విదేశీ సంస్థకు ఆనాడు 55 కోట్ల నిధులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అంతేకాదు మూడేళ్ల పాటు రేసింగ్ జరిగేలా 600 కోట్లతో ఒప్పందం జరగలేదా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. ఫార్ములా ఈ రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ట ఏ మాత్రం పెరగలేదన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ జాములు చేసి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించారని మండిపడ్డారు. ఆధారాలు కనిపిస్తున్నా అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయించడాన్ని తప్పుబట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు నిధులు మంజూరు ఎలా చేస్తారని అన్నారు. హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారని చెప్పుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ ఫార్ములా ఈ రేసు కోసం 2.8 కి.మీల ప్రత్యేక ట్రాక్‌ను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. నిబంధనలను అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టడం

వివరాలు 2లో

## మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

- ప్రస్తుతం 3 కోచ్‌లతో నడుస్తోన్న హైదరాబాద్ మెట్రో రైల్
- 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్న ప్రభుత్వం
- అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన
- ఎల్ అండ్ టీతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్

వివరాలు 2లో

## హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేశారు” అని ఎక్స్ వేదికగా మోదీ ట్వీట్ చేశారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపై హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ట్వీట్ చేశారు. ‘చౌతాలా మరణం చాలా బాధాకరం. ఆయనకు నా నివాళులు. ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, సమాజానికి సేవ చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు’ అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల హరియాణా మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. “ఓం ప్రకాశ్ చౌతాలా సీఎంగా ఉన్నప్పుడు నేను లోక్‌సభ సభ్యునిగా ఉన్నాను. మా మధ్య మంచి స్నేహ సంబంధం ఉండేది. చౌతాలా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఆయన ఎప్పుడూ యాక్టివ్?గా ఉండేవారు. ఆయన ఇంత తొందరగా మనల్ని విడిచి వెళ్లిపోతారని నేను ఊహించలేదు. ఆయన చాలా మంచి వ్యక్తి, నాకు పెద్దన్నయ్య లాంటివారు” అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మరణవార్త చాలా బాధాకరం. ఆయన హరియాణాకు, దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసు న్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను’ అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు.

## అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

### - బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు. తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పూర్తి వీడియోను బయటపెట్టాలన్నారు.

## ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమే

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడమా? బీఆర్ఎస్ నేతల దోపిడీతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీశారని, ఏం చేసినా వారి స్వలాభం కోసమేనన్నారు. ప్రజలు ఛీకొట్టి గద్దె దింపినా అధికారంలో ఉన్నామనే భ్రమలతో కేటీఆర్ బెదిరింపు వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కేసులో అధికారులకు సహకరించాల్సిన కేటీఆర్, అహంకారంతో విర్రవీగుతూ ఉద్యమకారులంటూ కేసుకు సంబంధం లేని మాటలు చెప్పడంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్యే మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ం

## ఎన్నికల హామీలపై చర్చ జరగాల్సిందే.. : తలసాని శ్రీనివాస్‌యాదవ్

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆ హామీలపై చర్చ పెట్టాలని తాము కోరామని తెలిపారు. ఇవాళ ఉదయం శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా పాయింట్‌లో తలసాని మాట్లాడారు. ఫార్ములా వన్ రేసు సందర్భంగా అవినీతి జరిగిందంటూ తమ నాయకుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, ఫార్ములా వన్‌పై చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని తలసాని వెల్లడించారు. శాసనసభలోతమ దళిత ఎమ్మెల్యేలకు చెప్పులు చూపించారని ఆయన ఆరోపించారు. సభ రికార్డులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాము అన్ని విధాల సభకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

## ధరణి దోపిడికి భూ భారతితో చెక్: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ధరణి పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్ళినా సీఈఓ గా గాదే శ్రీధర్ రాజే ఉన్నారని పేర్కొన్నారు. శ్రీధర్ రాజు ద్వారా విదేశాలకు సమాచారాన్ని పంపించారని ఆరోపించారు. అత్యంత సున్నితమైన సమాచారాన్ని విదేశీయుల చేతిలో పెట్టారని.. ఈ తీవ్రమైన నేరానికి పాల్పడిన బాధ్యులకు తప్పకుండా శిక్ష పడాలన్నారు. విదేశాలకు వెళ్లి వివరాలు ఇవ్వాలని కోరినా వారు సహకరించడం లేదని తెలిపారు సీఎం రేవంత్.ధరణి పోర్టల్ తో రైతుల సమాచారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని అన్నారు సీఎం. ఈ పోర్టల్ నిర్వహిస్తున్న సంస్థ సిఈవో గాదే శ్రీధర్ రాజు ద్వారా డేటాను విదేశాలకు పంపించారని పేర్కొన్నారు. అక్కడ వాళ్ళు ఒక్క క్లిక్ కొడితే మన సమాచారం అంతా నాశనం అవుతుందని.. ఇక్కడి సర్వర్లు కూడా క్రాష్ అవుతాయని తెలిపారు. అందుకే మేము అధికారంలోకి రాగానే ఎంతోమంది నిపుణులు, మేధావులు, రైతు నేతలతో చర్చించి ధరణిని రద్దు చేశామని వెల్లడించారు.భూములపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ధరణి పేరుతో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు.**భూ భారతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం..** భూ భారతి బిల్లుకు తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం లభించింది. ఆర్ఓఆర్ – 2020 ని కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. భూ దస్త్రాలు, యాజమాన్య హక్కుల చట్టం – 2024 పేరుతోనే అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ బిల్లును ప్రవేశపెట్టారు. సభ్యుల చర్చ అనంతరం ఈ బిల్లుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆమోదించారు. ఈ బిల్లుతో ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయనుంది ప్రభుత్వం. కొత్త చట్టం కింద రికార్డులను నమోదు చేస్తారు. గతంలో రద్దు చేసిన అనుభవదారుడి కాలమ్ ను మళ్లీ తీసుకురానున్నారు.

# ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

(మొదటి పేజీ తరువాయి)

పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు.ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం. మాపై ఆరోపణలు చేసి కక్ష సాధింపుల కోసం మాత్రమే పరిమితం కాకుండా వాస్తవాలు తెలిసేలా మాట్లాడాలి. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారు. స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి’ అన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చి స్పీకర్, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్లు, పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమేనన్నారు.

## మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి.. దాన్ని 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. త్వరలోనే ఆరు కోచ్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మెట్రో అధికారులు, ఎల్ అండ్ టీ యాజమన్యంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కోచ్‌ల పెరిగితే, హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని, కూర్చొని ప్రయాణించే వీలు కలుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇక మెట్రో సెకండ్ ఫేజ్‌కు కూడా రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే! రెండో దశలో చేపట్టబోయే పనులపై డీపీఆర్ రెడీ అయింది. శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం.. పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది. ఎయిర్‌పోర్ట్ కారిడార్‌లో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించేలా ప్రణాళిక రెడీ చేశారు. నాగోల్-ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్, మియాపూర్ %-% పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ.318 కోట్లు ఖర్చు అవుతుంది.

## హైకోర్టులో కెటిఆర్‌కు స్వల్ప ఊరట

- 30 వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశం
- క్వాష్ పిటిషన్‌పై వాదనలు విన్న కోర్టు
- తదుపరి విచారణ 27కు వాయిదా




**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం.. ఈనెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. అయితే ప్రాథమిక దర్యాప్తు ఇప్పటికే పూర్తయినందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని, ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరారు. ‘అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవు. ముఖ్యంగా 13(1)(జీ) సెక్షన్ ఈ కేసుకు వర్తించదు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరైంది కాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ కూడా లేకుండా కేసు పెట్టారు. కేవలం రాజకీయ కక్షసాధింపు కోసమే కేటీఆర్‌పై కేసు పెట్టారు.ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబరు 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కి తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసిందని వాదించారు. సీజన్-9 వల్ల దాదాపు రూ.700 కోట్ల లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు అంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దయింది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్టు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు‘ అని కేటీఆర్ తరఫు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ‘ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమే. అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదు. దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. రెండు నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. కేసు నమోదు కోసం గవర్నర్ నిర్ణయానికి పంపారు. గవర్నర్ ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు డబ్బు విదేశీ కరెన్సీలో చెల్లించారు. దీంతో హెచ్ఎండీఏపై అధిక భారం పడింది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్‌బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థికశాఖ అనుమతి కూడా లేదు‘ అని ఏజీ వివరించారు. గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు అనేది దర్యాప్తు కోసమేనని వివరించారు. కేసు పూర్తి వివరాలు అభియోగపత్రంలో ఉంటాయని, రూ.56 కోట్లకు పైగా చెల్లింపుల్లో నిబంధన ఉల్లంఘన జరిగిందని ఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌లో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి పిటిషన్ వేశారు.

## అక్కడ అంబేద్కర్‌కు.. ఇక్కడ స్పీకర్‌కు అవమానం

- కెటిఆర్ ఎందుకు భయపడుతున్నట్లు
- జైలులో యోగా చేస్తానని చెప్పలేదా
- కేబినేట్ అనుమతి లేకుండా డబ్బులు ఎలా చెల్లిస్తారు
- మంత్రి సీతక్క ఘాటు విమర్శలు
- భారాస ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలన్న కాంగ్రెస్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 20:** పార్లమెంటులో అంబేద్కర్‌ను, అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించారని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆమె మాట్లాడారు. క్యాబినెట్ ఆమోదం తీసుకొని ఫార్ములా ఈ-రేసుకు కేటీఆర్ డబ్బులు చెల్లించారా అని ప్రశ్నించారు. ముసుగు వేసుకుని భారాస రాజకీయం చేస్తోందని విమర్శించారు. ‘జైలుకు వెళ్లి యోగా చేస్తానన్న కేటీఆర్ ఎందుకు భయపడుతున్నారు. తప్పు చేయకపోతే విచారణ ఎదుర్కొని నిర్దోషిగా బయటికి రావచ్చు కదా? కేటీఆర్ తన సమస్యను రాష్ట్ర ప్రజల సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేని అంశానికి సభలో చర్చ ఎందుకు అని అడిగారు. గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చిన కేసుకు సభలో చర్చ అవసరం లేదని చెప్పారు. బీఏసీలో ఫార్ములా ఈ-రేసు మీద చర్చ కోసం భారాస ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ కేసులు ఎదుర్కొన్న నాయకులు కోర్టుకు వెళ్తే తప్పుపట్టిన ఆయన.. ఇప్పుడు కోర్టు మెట్లు ఎందుకు ఎక్కారు? కేటీఆర్‌కు నిజాయతీ లేదు. లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే భూ భారతి బిల్లుపై చర్చ జరగకుండా అడ్డుకునే కుట్ర చేస్తున్నారు. వాళ్ల భూ కబ్జాల బాగోతం బయట పడుతుందనే ఇలా చేస్తున్నారు. అందరూ చట్టం ముందు సమానులే.. ఫార్ములా ఈ-రేసు కేసులో విచారణ ఎదుర్కోవాల్సిందే‘ అని సీతక్క చెప్పారు. ఇదిలావుంటే భారాస ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. స్పీకర్‌ను అవమానించిన వారి సభ్యత్వం రద్దుకు డిమాండ్ చేస్తున్నామన్నారు. దళిత వ్యక్తి సభాపతి అయినందునే ఎమ్మెల్యేలు పేపర్లు చింపి విసిరారన్నారు. వారి ప్రవర్తన దురహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. దళితుడైన స్పీకర్‌పై పరుష పదాలతో మాట్లాడారని చెప్పారు. గతంలో సంపత్‌కుమార్ పేపర్ విసిరేస్తే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. భారాస ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని స్పీకర్, సీఎంను కోరుతున్నామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలిపారు. శుక్రవారం తెలంగాణ శాసనసభలో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. భారాస ఎమ్మెల్యేలు పార్ములా ఈ-రేసుపై చర్చకు పట్టుబట్టారు. అది ఒక వ్యక్తికి సంబంధించిన అంశమని స్పీకర్ తెలిపారు. దీంతో భారాస ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా మార్షల్స్ అడ్డుకున్నారు. ఈక్రమంలో భారాస శాసనసభ్యులు పేపర్లు చించి సభాపతి వైపు విసిరారు. అనంతరం భారాస ఎమ్మెల్యేలు ఉన్న వైపు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పేపర్లు చించి విసిరారు. వారంతా పరస్పర నినాదాలు, ఆరోపణలు చేసుకున్నారు.

# అమిత్ షాని వెంటనే కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

**• జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 20:** పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ తెలిపారు.అంబేద్కర్ ని తలుచుకునే బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గంలో చోటు లభిస్తుందని అమిత్ షా వ్యాఖ్యానించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగినది బిజెపి పార్టీ అంబేద్కర్ గొప్పతనం గురించి చెప్పడం కమటనాటకం అని ఎప్పటికైనా అది మనువాద పార్టీ అని దళితులు మేధావులు అంబేద్కర్ఈస్టులు గమనించాలని



కోరారు.ఆమహనీయుని మీద తాను చేసిన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని లేదంటే దేశ పౌరుల అంబేద్కరిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగినది.బాధ్యతాయుతమైన కేంద్ర హోం మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హెయానీయమని తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయకుంటే భవిష్యత్తులో జాతీయ మాల మహానాడు పక్షాన తీవ్ర నిరసన ఉంటుందని తెలపడం జరిగినది

## సిసిఎల్ మంజూరు చేయాలని దంతాలపల్లి ఎంపీడీవోకి టిపిటిఎఫ్ మండల శాఖ వినతి




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 20:** సిసిఎల్ మంజూరు చేయాలని దంతాలపల్లి ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసినటిపిటిఎఫ్ మండల శాఖ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ ఆరవ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు ఎన్యుమరెటర్లు గా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విధులు నిర్వహించడం జరిగింది. ఈ సమగ్ర సర్వే షెడ్యూల్ కాలంలో సాధారణ సెలవు రోజులైనా నవంబర్ 9, 10 ,15 మరియు నవంబర్ 17 మొత్తం నాలుగు రోజులు సర్వే విధులు నిర్వహించారు.ఈ నాలుగు సేలవ రోజులలో సర్వే విధులు నిర్వహించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు ఉత్తర్వులు విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని దంతాలపల్లి ఎంపీడీవో యన్ వివేక్ రామ్ కి దంతాలపల్లి(టిపిటిఎఫ్) మండల శాఖ ప్రాతినిధ్యం చేసింది. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు తాలూరి రవీందర్, మరియు టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, ఉపాధ్యాయులు పావని తదితరులు పాల్గొన్నారు.

## నెమలి సురేస్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**• మధ్యతరగతి కుటుంబాలను అర్థం చేసుకునే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి తక్కిందని గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య సతీష్**



**తొలి అక్షరం/బయ్యారం, డిసెంబర్ 20:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నిరుపేదలైన కుటుంబాలకు సహయ సహకారం పార్లమెంట్ సభ్యులు పొరిక, బలరాం నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాలతో నెమలి, సురేష్ కు సీఎంఆర్ఎఫ్ ఫండ్ నుండి 10500 రూపాయల చెక్కును అందించడం జరిగింది నిరుపేదలైన కుటుంబాలను ఆదుకోవడంలో ఏ పార్టీ అయినా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ కీ మాత్రమే సాధ్యమవుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో భూక్య,సతీష్ నాయక్, బోడ గణేష్ నాయక్, గుగులోత్,లచ్చిరాం నాయక్, శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలియజేసిన టీపీటీఫ్ పెద్ద వంగర మండల శాఖ




**తొలి అక్షరం/పెద్దవంగరడిసెంబర్ 20:** జిల్లా కేంద్రం లో గత 12 రోజులు గా తమ న్యాయమైన డిమాండ్స్ తీర్చాలని నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు టీపీటీఫ్ మండల శాఖ తరుపున సంగీబావం, మద్దతు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా టీపీటీఫ్ నాయకులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్ట్ ఆదేశాల ను అమలు చేయకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు... సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని విద్యా శాఖ లో విలీనం చేయాలనీ, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, విద్యా రంగం లో క్రియాశీల పాత్ర ఫోషిస్తున్నా కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమం లో టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిల్లర్ సోమారపు ఐలయ్య, జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి వొళ్ళాల శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, సంతోష్, నిరంజన్, రమాదేవి, కరుణ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ ఋణాలను సద్వినియోగం చేసుకోవాలి..

**• ఎస్సీ కార్పొరేషన్ ఇ డి కె. శ్రీనివాస్ రావు..**




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 20:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే ఋణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి, కె. శ్రీనివాస్ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవ సహకార అభివృద్ధి సంస్థ మహబూ బాబాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లో ప్రధాన మంత్రి అనసుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం (పిఎం అజయ్),బ్యాంక్ అను సంధానం ద్వారా సబ్సిడీ ఋణముల పథకములు,స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లతో సహాఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేయబడిన వివిధ పథకాలపై వివరించారు. ఇట్టి పథకాల పట్ల అవగాహన,సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందలన్నారు. ఈకార్యక్రమంలో . కార్యనిర్వాహక సంచాలకులు, ఎస్సీ కార్పొరేషన్, పి.సురేష్ ఏఈవోనెల్లికుదురు, ఎపిఎం ఏపీఓ ,స్థానిక స్పెషల్ ఆపిసర్, పంచాయతీకార్యదర్శి,మధు,స్థానిక మహిళలు,, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాదరి ప్రశాంత్, స్థానిక ఎస్సీ నాయకులు,సంద శ్రీనివాస్, అరపెల్లి రామచంద్రు, బుర్గుల మోష, కొమ్ము శ్రీనివాస్, సతీష్, స్వామి, సాంబయ్య, బందు వెంకటయ్య, బందు రాములు,తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి: (సిపిఎం పార్టీ డిమాండ్)

**• మండల కేంద్రంలో,అమిత్ షా దిష్టిబొమ్మ దహనం**



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 20:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), తీవ్రంగా ఖండిస్తూ శు క్రవారం చేన్నరావుపేట మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో భారత రాజ్యాంగంపై జరుగుతున్న చర్చ సందర్భంగా అంబేద్కర్ అనే పేరుకు బదులు ఏదైనా దేవుని పేరు ఆస్వాదిస్తే మీకు పుణ్యమైనా కలుగుతుందని స్వర్గానికి వెళ్తారని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాన్ని మనసులో పెట్టుకొని ఎన్నికల సందర్భాల్లో అంబేద్కర్ సిద్ధాంతాలను పొగడడం బహుజనుల ఓట్ల కోసమే తప్ప దళిత బహుజనుల మీద ప్రేమతో కాదని ఆవేదన వ్యక్తం అనంతరం తెలంగాణ అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జన్ను రవి మాట్లాడుతూ దళిత బలహీన వర్గాలు రాజ్యాధికారానికి దూరమవుతున్నారని లక్ష్యంతో గొప్ప మేధావి మహానుభావుడైన అంబేద్కర్ ఓటు హక్కుతో ప్రజాస్వామ్యంలో ప్రజలకు హక్కులు ఆత్మగౌరం రిజర్వేషన్ వర్తించే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించాడని తెలిపారు . మన భారత దేశంలో జాతి, కులం, మతం వర్గం వివిధ భాషల వర్గాల ప్రజలు నివసిస్తున్నారంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మే మన దేశానికి వెన్నెముక అని అలాంటి బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం దేశాన్ని కించపరచడమేనని ఆవేదన చెందారు. ఈ అంశంపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం విడాలని పేర్కొన్నారు.దేశ ప్రజలకు హోంమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్,జన్ను రమేష్,ఐలయ్య అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు జన్ను రవి,కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి బాష్మియా, నాయకులు తాటికాయల మధు, చిలపాక ప్రవీణ్, కుక్కల నవీన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 20:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అక్కల్ చెడ గ్రామానికి చెందిన బోనగిరి హైమ అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు...ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 20 వేల రూపాయలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి లావుడ్య వెంకన్న నాయకులు బోనగిరి సారయ్య బాధవత్ వీరు పెద్దమ్మల రాజేందర్ ముత్యం భద్రయ్య ఇస్లావత్ వీరు నాయక్ ఈర్ల శ్రీను తేజవత్ శివ తేజవత్ రాజు రాంచంద్రు బాలు పోతరాజు బాలు లావుడ్యా శివ రాజు భూక్య నవీన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు సర్వే



**తొలి అక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్ 20:** మండల కేంద్రంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో భాగంగా అర్హులైన కుటుంబానికి ప్రతి ఇంటింటికి తిరిగి సర్వే ప్రారంభించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వడానికి కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నన్నే బోయిన రమేష్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య,మెంతుల రమేష్,బండి పద్మ,దోని కమలమ్మ,కోలా విజయ్,నాని,చెవ్వా వెంకన్న,బొంత శ్రీను,జోరు వీరయ్య,లక్క రాజు,చెవ్వా బక్కన్న,శోభన్,సిద్ధ క్రాంతి,అల్లి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మహా న్యూస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్) డిసెంబర్ 20:**నూతన సంవత్సర మహాన్యూస్ క్యాలెండర్ 2025 ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ఆవిష్కరించారు.శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించగా,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,నూతన ఒరవడికి తో ప్రతికార్యక్రమని పాఠకులకు అందించడంలో మహాన్యూస్ ముందంజ లోఉంటుంద న్నారు. మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు,టియు డబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, డిసిఆర్ బి సిఐ సత్యనారాయణ, మహాన్యూస్ మహబూబాబాద్ ప్రతినిధి, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, ఎస్ ఐలు విజయ్,బీమారెడ్డి, జర్నలిస్ట్ లు గాడిపల్లి శేఖర్, గిరి, వెంకట్, ఉమ్మడిగాని మధు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## సుంకరి కృష్ణ గురుస్వామి నివాసంలో ఘనంగా అయ్యప్ప స్వామిమహా పడిపూజ



**తొలి అక్షరం/పాపన్నపేట.డిసెంబర్.20:** మండల కేంద్రమైన పాపన్నపేటలో ఏడుపాయల ఆలయ మాజీ డైరెక్టర్ సుంకరి కృష్ణ గురుస్వామి స్వగృహంలో శుక్రవారం నాడు ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు.. ఈ మహా పడిపూజ బద్దపురం సంగమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడి పూజ నిర్వహించగా పాపన్నపేట, టేక్మాల్ మండలాల నుండి భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరై పూజలో పాల్గొన్నారు... మహా పడి సుంకరి కృష్ణ గురుస్వామి మహా పడిని వెలిగించగా అయ్యప్ప స్వాముల భజన,లో భాగంగా పాడిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి.. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. డాక్టర్ సుగుణాకర్ గురుస్వామి..వెంకట్ గౌడ్ స్వామి .శివ స్వామి. బాలయ్య స్వామి. అనిల్ స్వామి. రాజు గురుస్వామి. సుంకరి రామచందర్. గురు స్వామి రాజా గౌడ్ గురు స్వామి. కుర్తివాడ గణేష్ గౌడ్ గురు స్వామి చినూరు శ్రీను స్వామి. శరత్ స్వామి. సురేందర్ సింగ్ స్వామి. దుర్గేష్ గంట స్వామి వినేష్ గౌడ్ స్వామి. పృథ్వీ స్వామి. కర్ణ అప్ప స్వామి. కోరంపల్లి మహేష్ స్వామి. కన్నె స్వాముల తో పాటు తదితరులు పాల్గొన్నారు



# నూతన ఇరానీ కేప్‌ను ప్రారంభించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 20:** నర్సంపేట ఎమ్మెల్యే నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభిమాని నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫిక్ నర్సంపేట అంగడి సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఫాతిమా ఇరానీ కేఫ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అనంతరం ఫాతిమా ఇరానీ కేఫ్ యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్,నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ,నర్సంపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు డిష్ బాబా, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అయూబ్ భాయ్,సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, నాంపెల్లి వెంకటేశ్వర్లు,5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, నర్సంపేట పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్,యూత్ కాంగ్రెస్ నాయకులు దేశి సాయి పటేల్,మచ్చకంటి మనోజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మారుమూల తండాకు రోడ్డు సౌకర్యం..

- డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతూ బాలాజీ నాయక్..
- నల్లగుట్ట తండాలో సిసి రోడ్డు ప్రారంభం..
- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు..




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 20:**ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి మారుమూల గ్రామాల్లోని తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షులు గూగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శు క్రవారం మండలం లోని నల్లగుట్ట తండాలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనిని డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, ఆ గ్రామ శాఖ అద్యక్షులు సురేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో పారదర్శకంగా అవినీతికి తావులేకుండా ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అద్యక్షులు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్,రమేష్,పంచాయతీ కార్యదర్శి వెంకన్నలచ్చునాయక్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- విద్యార్థుల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం చేస్తాం: ఏఐఎస్ఎఫ్
- తమ డిమాండ్లు నెరవేరే వరకు నిరసనలు తప్పవు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కాశిరెడ్డి, మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, షాద్నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్20:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కాశిరెడ్డి, మణికంఠ రెడ్డి పుట్ట లక్ష్మణ్ , ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాశ్ నాయక్ తదితరులు అసెంబ్లీ ముట్టడిలో ఈ నిరసన సమయంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి, పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరితే అక్రమ అరెస్టులు చేస్తారా అంటూ ప్రశ్నించారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, ఈ విధానం పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ప్రతికూలమని పేర్కొంటూ, రాష్ట్ర అసెంబ్లీలో దీని రద్దుకు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై మతతత్వ భావజాలం రుద్దేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లు తదితర పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా వ్యవస్థ పై భద్రత పెంపొందించాలి. కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపి, నిబంధనలు అతిక్రమించిన విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యత మెరుగుపరచాలని సూచించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి, భద్రతతో కూడిన పే స్కేల్ అందించాలని విజ్ఞప్తి చేశారు. నిరసన సందర్భంగా పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. విద్యార్థి సంఘాలు ఈ చర్యను తీవ్రంగా ఖండించాయి. సమస్యలు పరిష్కరించడానికి బదులు నిరసనకారులను అరెస్ట్ చేయడం అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించే వరకు నిరసనలు ఆపబోమని ఏఐఎస్ఎఫ్ నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే మరింత తీవ్రంగా ఆందోళనలు జరుగుతాయని హెచ్చరించారు.



# బాలల భవితకై విద్య


- మండల పరిధి స్కూళ్ళ దత్తత
- కూతురు పుట్టిన రోజు కానుకగా ప్రకటన
- మండల ప్రజల సంతోషానికే నిర్ణయం
- విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మూల్యాంకన పుస్తకాల పంపిణీ





**తొలి అక్షరం/పెద్ద వంగర, డిసెంబర్ 20:** మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరి పాఠశాల కస్తూర్బా గాంధి బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం సుంకరి శ్రీను చైతన్య దంపతుల గారాల కూతురు ఖుషి. మొదటి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మూల్యాంకన పుస్తకాల తోపాటు ఈవినింగ్ స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పాన్సర్లకు విద్యార్థులు విద్యాలయ ఆవరణలో ముక్త కంఠంతో హ్యాపీ బర్డే గానం ఉచ్చరిస్తూ జిల్లా అధికారులకు మారు మోగిన చప్పట్లతో ముచ్చట గొలుపే వాతావరణంలో ఆహ్వానం పలికి మంత్ర ముగ్ధుల్ని చేశారు, సుంకరి శ్రీను మాట్లాడుతూ.నేను ఈ పెద్దవంగర గ్రామంలో పుట్టి పెరిగి నా ప్రాథమిక విద్య ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి స్థిరపడి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ.. పుట్టి పెరిగిన గ్రామం పై మమకారంతో ఈ కార్యక్రమం చేస్తున్నానని బావ ప్రకటన చేశారు, ఈ పాఠశాలలొ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు జిల్లాలో నాలాగ విద్యా వికాసంతో ఎదిగి మంచి ఉద్యోగం పొందిన వారిని మానవీయ కోణంలో సమాజ భవితకై హార్దిక స్వలంబనకు విద్య తొలి మెట్టని మరవ వద్దని ఆ వైపు పయనించి వారిని స్ఫూర్తిగా తీసుకొని అవగాహనతో కొనసాగించే వారిని మీరందరూ.. కూడా స్ఫూర్తిగా.. తీసుకొని ప్రతి ఒక్కరూ కూడా పుట్టి పెరిగిన గ్రామంలొ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల అభిప్రాయాలు గౌరవించి ప్రతి ఒక్కరూ మీ అభివృద్ధి అడుగు జాడలను పునికి పుచ్చుకొని నిత్య అన్వేషణతో విద్యను నిక్షిప్తం చేసుకుని క్లెవర్ గా మారాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తపిస్తూ తోటి వారికి సహాయం చేస్తూ మానవ సేవయే మాధవ సేవ అని మీ అభివృద్ధిని మీ పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా పెట్టి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని ఆకాంక్షిస్తూ మాకు మా కూతురు మీలో ఒకరిగా ఎదగాలని కోరుకుంటూ మీకై ఈ నిర్ణయం తీసుకున్నాను ఇక ఎదగాలని తపనతో మీరు ముందుకు సాగాలని ఈ కార్యక్రమానికి ఒడిగట్టానని తెలిపారు. విద్యార్థుల భవితకు అధికారుల స్పందన భవిష్యత్తు ఆచరణకు పరి కొలిపిందని ఫస్ట్ గుర్తింపు వస్తది ఇంకా బృహత్కర కార్యక్రమాలు చేయడానికి నాలో బాధ్యత పెంచిందని బావ ప్రకటన చేశారు.ఈ కార్యక్రమం లొ జిల్లా విద్య అధికారి రవీందర్ రెడ్డి. మండల ఎంఈఓ బుదారపు శ్రీనివాసు. తొర్రూర్ ఎంఈఓ బుచ్చయ్య. ఎంపీడీవో వేణుమాధవ్. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సంకేపల్లి రవీందర్ రెడ్డి. మధుసూదన్ రావు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ. రాజలింగం. శ్రీధర్.కవిరాజు. హైమా. అంబా భవాని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల పూర్ణచందర్. తన్నీరు వేణు. ఉప్పలయ్య బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరుపెల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ డి మమత, ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ శిబిరంనకు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ డి మమత, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 83 పశువులు రాగా 55ఎదకు రాని 23దూడలకు నట్టల నివారణ మందులు 5 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు శిబిరంలో ఎల్ ఎస్ ఏ మురళి , గోపాలమిత్ర సూపర్వైజర్ కె రఘువీర్ , గోపాలమిత్రులు రావుల రాజు , స్ రామరాజు , ఎన్,బిక్షపతి, పశు మిత్రలు కె శారదా, బి చిన్ని గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది

- తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి
- మహా న్యూస్ టీవీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 20:** ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ (ఏఎంసి) హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలో మహా న్యూస్ టీవీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ దూలం శ్రీనివాస్, మహా న్యూస్ ఛానల్ పాలకుర్తి నియోజకవర్గ ప్రతినిధి పంజాల శ్రీకాంత్ లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడమే కాకుండా ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి చేరవేయడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని అన్నారు. పట్టణంతోపాటు మండలంలో ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని... జర్నలిస్టులందరూ చిన్న సమస్య అయినా మా దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జర్నలిస్టులు నారాయణ రాజు, మెరుగు రమేష్, ప్రసాద్, యాకన్న, శ్రీకాంత్, సంతోష్, రవి, భాస్కర్, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో దుప్పట్ల పంపిణి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని పెద్ద కొర్పోల్ కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. 149 మంది విద్యార్థిని లకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ గంగా మహేశ్వరి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసుల సమస్యలు ఇంతింతకాదాయా..!!

- కాలనీ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరంతర పోరాటం నీర్వహిస్తాం..
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య..



**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)డిసెంబర్ 20:** డబుల్ బెడ్ రూమ్ కాలని వాసుల సమస్యలు ఇంత కాదు చేప్పడానికి మాటలు రావడం లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య ఎద్దేవాచేశారు.శుక్ర వారం మహబూబాబాద్ పట్టణం లోని ప్రజా సమస్యల అధ్యాయనానికి ఇంటింటికి సిపిఎం కార్యక్రమం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపాలిటీ ఫ్లార్ లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడుతూ. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో మహబూబాబాద్ పట్టణం రెండువందల మందికి పైగా డబుల్ బెడ్ రూమ్ మంజూరి అయినది వాళ్లకు ఇండ్లు కూడా కేటాయించడం జరిగిందన్నారు.కానీ వాళ్లకు సరైన వసతులు కల్పించడంలో విఫలమైనరాని అన్నారు, డబుల్ బెడ్ రూమ్ ఏరియాలోని ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రాక చాలా ఇబ్బంది పడుతు న్నారని పై అంతస్థులో నివాసం ఉంటున్న వాళ్ళకైతే నీళ్లు రాక చుట్టుపక్కల భావి గానీ బోర్లు గానీ లెకపోవడంతో కాలాని వాసుల కష్టాలు చాలా తీవ్రంగా ఉన్నాయని వెంటన్నే సంబంధించిన అధికారులు పరిష్కరించాలని అన్నారు.కాలనిలో సరైన రోడ్లు లేక ప్రజలు వర్షం వస్తే వరద నీళ్లు తో రోడ్ల మునిగి బురద మయంగా మరి నడవటానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాలనిలో సైడ్రైనేజి వ్యవస్థ పూర్తిగా లేకపోవడంతో ఇండ్లలోని వేస్టేజి నీళ్లు బైటికి వెళ్లలేక రోడ్లమీదికి రావడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతు న్నారని అన్నారు.వేల్పుల సత్యం నగర్ నుండి డబుల్ బెడ్ రూమ్ కాలానికి రావాలంటే రాత్రి వెళ్ళల్లో ముఖ్యంగా కూలికి వెళ్లి వచ్చే మహిళలు విధి దీపాలు లేక భయంతో వనికి పోతున్నారని అన్నారు, అనేక సార్లు మున్సిపాలిటీ అధికారులకు పిర్యాదు చేసిన గానీ పట్టించు కోకపోవడం లేదని బాధాక రమైన విషయమని అన్నారు.ప్రజలకు అండా ఎర్రజండాలి సమస్యలు పరిష్కార మయ్యేంతవరకు బాధితులతో మున్సిపాలిటీ ముందు సిపిఎం పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేస్తామనిఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి టూ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజుఎస్కె మకరంజాన్ మేకల వీరేష్ ఉపేందర్,బాబు ,శ్రీను లతో పాటు కాలానివాసులు పాల్గున్నారు.

# కరెంటు షాక్‌తో ఆవు మృతి..

**తొలి అక్షరం/కేశంపేట,డిసెంబర్20:** కరెంట్‌షాక్ కొట్టి ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం కేశంపేట మండల పరిధిలో పోమాల్ పల్లి గ్రామ శివారులో జరిగింది. నిదూరం జంగయ్యకు చెందిన ఆవు గ్రామంలో తంగళ్ల గడ్డ సమీపంలో మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ కు చుట్టు రక్షణ దిమ్మెలు నిర్మించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సుమారుగా రూ.80000 వేల రూపాయల ఆవు అని రైతు రోదించాడు. తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని నిదురం జంగయ్య కోరాడు.



# నర్సంపేట మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది

**• ప్రజా సంక్షేమం వదిలి కక్ష సాధింపు పరిపాలన • నర్సంపేట అభివృద్ధి బహిరంగ చర్చకు సిద్ధం • అక్రమ కేసులపై బి.ఆర్.ఎస్ న్యాయ పోరాటాలు కొత్తేమీ కాదు • పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే**



తొలిఅక్షరం,నర్సంపేట డిసెంబర్ 20: నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసన సభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచాలని చూస్తుంది అని ఈ కార్ రేస్ ద్వారా హైదరాబాద్ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా పెంచిన కేటీఆర్ పైన అక్రమ కేసు పెట్టడం దుర్మార్గం మున్సిపల్ శాఖ మంత్రిగా మాజీ మంత్రి కేటీఆర్ ఐటీతో పాటు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టాలని కుట్రతో పరిపాలన చేస్తున్నది ప్రజా సంక్షేమంకోసం పాలన చేయడం లేదు ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పరిపాలనను గాలికొదిలేసి కుట్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతి చరిత్ర పైన దాడి చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని,గేయాన్ని మార్చినారు తెలంగాణ ఉనికిని చరిత్రను మార్చే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది.తెలంగాణ వ్యతిరేకుల ఎజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది.ఫార్ములా ఈ రేస్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం ఇది దేశ ప్రతిష్టకు భంగం కలుగుతుంది అని తెలిపారు. స్వయంగా వారి మంత్రి అవినీతి జరగలేదని చెపుతున్నారు కేవలం రూల్స్ వాయులేషన్ మాత్రమే అంటున్నారు.దీనికి ఏసీబీ కేసుఎలా వర్తిస్తుందో ప్రభుత్వం చెప్పాలి.ఈ రేస్ ఫార్ములా అంశం పైన అసెంబ్లీలో చర్చ పెట్టమంటే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతుంది ఓటుకు నోటు తో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్ కుట్ర పూరితంగా కక్షతో ఎన్ని అక్రమ కేసులు పెట్టిన న్యాయపరంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే గడిచిన సంవత్సర కాలంలో తెచ్చిన నిధులు జీరో గుండు సున్న. బి.ఆర్.ఎస్.ప్రభుత్వం లో నేను ఎమ్మెల్యేగా తెచ్చిన అభివృద్ధి నిధులను ఆపివేసి టెండర్లను రద్దు చేసినారు. ప్రస్తుతం గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ గా కొత్తగా టెండర్లు వేసి నేను తెచ్చిన నిధులనే అభివృద్ధి పనులుగా చూపిస్తున్నారు.టి.యు.ఎఫ్.ఐ.డి సి.నుండి తెచ్చిన 50 కోట్ల నిధుల పైన తప్పుడు ప్రచారం చేసి కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఏ ముఖంతో ఆ నిధులతో మేము అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు అని అన్నారు.టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధుల పైన గెలిచిన ఎమ్మెల్యే ఒక్కరోజైనా సమీక్ష సమావేశం నిర్వహించారా?నిధులను కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చింది అని చెప్పే ధైర్యం కాంగ్రెస్ నాయకులకు ఉందా.ఆరు కోట్ల నిధులతో నర్సంపేట మున్సిపాలిటీ లో పాకాల ఆడిటోరియంను నిర్మిస్తే ఎందుకు ప్రారంభించడం లేదు?మరో ఆరు కోట్లతో మున్సిపాలిటీ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మంజురు చేస్తే ఎందుకు పూర్తి చేయడం లేదు?శాశ్వత మంచి నీటి పథకం కోసం అర్బన్ మీషన్ భగీరథ పథకం ద్వారా నిధులు తీసుకు వచ్చాను పనుల ఎందుకు నిలిచి పోయాయి?మెడికల్ కళాశాల జిల్లా హాస్పిటల్ నర్సింగ్ కళాశాలలను పట్టించుకునే దిక్కులేదు వాటి అభివృద్ధిలో పురోగతి లేదు.పేద ప్రజల వైద్యాన్ని గాలికి వదిలేశారు ఓ.పి కొత్త హాస్పిటల్లో ఐ పి పాత హాస్పిటల్లో నడిపిస్తున్నారు అని ఎద్దేవా చేయడం జరిగింది.అంతేకాకుండా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కి గెలిచిన ఎమ్మెల్యే ఏ పద్ధతిలో అభివృద్ధి నిధులుసాధించారోచెప్పగలరా?.మున్సిపల్ శాఖ మంత్రి గా ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒక్కరోజైనా ఎమ్మెల్యే కలిసి నర్సంపేట అభివృద్ధి పైన చర్చించారా?. ముఖ్య మంత్రి మరియు ఎమ్మెల్యే మధ్య ఉన్న చిల్లర పంచాయితీతో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోయింది.నేను తెచ్చిన నిధులు దొంగ జీ.వో లు అని అన్నారు కదా మరి నీ సొంత కంపెనీతో కాంట్రాక్టు పనులు ఎలా చేస్తున్నావు? అని స్థానిక ఎమ్మెల్యే పై ప్రశ్నలు అస్త్రాన్ని కురిపించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పైన డిబేట్ పెట్టండి సంవత్సరం కాలంలో వారు చేసిన పనులు ఏమిటో నేను తెచ్చిన నిధులు ఏంటో చర్చిద్దాం అని సవాల్ విసిరారు జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణం టెండర్లు ఎందుకు రద్దైనవి? ప్రభుత్వ భూముల ఆక్రమణ భూ వివాదాలు,అవినీతి, పోలీస్ అక్రమ కేసులు,అరాచకాలు పెరిగినవి.కోటి రూపాయల ప్రజాధనం వృధా చేసి ప్రజా సంఘాలకు ప్రజలకు ఉపయోగపడే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను క్యాంప్ ఆఫీస్ గా మార్చుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు సందీప్ ఆధ్వర్యంలో బిజెపి నూతన బూత్ అధ్యక్ష ఎన్నిక



తొలిఅక్షరం/నర్సంపేట, డిసెంబర్ 20:నర్సంపేట పట్టణం లోని భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నర్సంపేట టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ సహాఎన్నికల ఇంచార్జ్ కొంకిసా విగ్నేష్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు,గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకొని బూత్ కమిటీలను నిర్మించడం జరిగింది. జరిగిన బూత్ కమిటీ ఎన్నికల్లో భాగంగా 153 బూత్ అధ్యక్షులు కందగట్ల నాగరాజు,154 బూత్ అధ్యక్షులు రాదారపు శివాజీ,171బూత్ అధ్యక్షులు మార్త సంధ్యా రాణి, లని భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నా పై తప్పుడు వార్తలు ప్రచారం చేశారు

**• సోషల్ మీడియాలో ప్రచారమైన వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు • షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • స్పీకర్ పై బీఆర్ఎస్ సభ్యుల అసభ్య ప్రవర్తన పై నిరసనగా పేపర్ విసిరాను**



తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్20: ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన ఆర్ఓఆర్ బిల్లును ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు నూతన ఆర్ఓఆర్ చట్టం ను అడ్డుకునే క్రమములో స్పీకర్ పోడియం పైపుకు దూసుకెళ్లారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ శాసన సభ్యుడు కే. పి.వివేకానంద్ గొప్ప హోదాలో ఉన్న దళిత స్పీకర్ పై బుక్ ను విసిరారు. ఆ వెంటనే మరో బీఆర్ఎస్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి ప్లక్ కార్డులు చించి స్పీకర్ పై విసిరినందున నిరసనగా పేపర్ అందుకొని కౌశిక్ రెడ్డి పై విసిరాను. పేపర్ విసిరితే దాన్ని చెప్పులు విసిరినట్లు అసత్య ప్రచారం చేశారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. కావాలంటే అసెంబ్లీ రికార్డులను పరిశీలిస్తే వాస్తవం తెలుస్తుందని తెలిపారు.

## నాగారం మాల మహానాడు సమక్షంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

**• మాల మహానాడు కుల పెద్ద పొనకంటి యాకయ్య**




తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నాగారం గ్రామం నుండి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అందులో భాగంగానే నెక్కొండ మండలంలోని నాగారం గ్రామంలో మాల మహానాడు కుల పెద్ద మనుషులు పొనకంటి యాకయ్య, పొనకంటి బుచ్చిరాములు సమక్షంలో, మాల మహానాడు మండల కో కన్వీనర్ పొనకంటి స్వామి, మాల మహానాడు యూత్ మండల అధ్యక్షులు దార్ల అనిల్, మాల మహానాడు డివిజన్ ఉపాధ్యక్షులు పొనకంటి కుమారస్వామి ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేసి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, పదవి నుంచి వైదొలగాలని అన్నారు."అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయిందని, అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్చరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టుకోవడం విడ్డూరమన్నారు. ప్రధాన మంత్రి మోడీ చర్య తీసుకోక పోవడం దారుణమని అన్నారు అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బిజెపి నేత వక్ర బుద్ధిని చూపించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనకంటి శంకరమ్మ వెంకట్ నర్స్, పొనకంటి వెంకటయ్య, అనుమాల మల్లయ్య, పొనకంటి వెంకటయ్య, పొనకంటి అంజయ్య, దాసరి లక్ష్మినారాయణ, పొనకంటి లక్ష్మయ్య, అనుమాల సత్యం, చీపురి వెంకన్న, పొనకంటి రమేష్, పొనకంటి శ్రీను, దాసరి రమేష్, అనుమాల మదు, చీపురి లక్ష్మినారాయణ, దాసరి యాకయ్య, పోనకంటి మదు, పొనకంటి సాంబయ్య, సింగుడాల రాజు, హర్షిత్, అరవింద్, మనోజ్, ఉంద్రాతి నాగయ్య, పిట్టల భిక్షం, ఉంద్రాతి మల్లేష్, నేరెళ్లి రాములు, పొనకంటి రాంబాయి, పోనకంటి స్వరూప, పొనకంటి సాంబలక్ష్మి, చీపిరి ప్రమీల, పొనకంటి రమ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి మనవరాలుని జన్మదిన సందర్భంగా ఆశీర్వదించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ) డిసెంబర్ 20: తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి మనుమరాలు మొదటి జన్మదిన వేడుక హుజురాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.వారితోపాటు ఆశీర్వదించిన తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయిక్, తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, తదితరులు, ఉన్నారు..



## మనువాద దురహంకార బిజెపి పార్టీ: సిపిఎం పార్టీ వెంకన్న



తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల నుండి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని, విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధవారం కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. "అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టుకున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బిజెపి అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోదీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. సిపిఎం పార్టీ నెక్కొండ మండల కమిటీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డుపల్లి వెంకన్న ప్రజానాట్యమండలి కళాకారుడు ఉంద్రాది రాజు,రైతు సంఘం లింగాల మల్లయ్య ఈ కార్యక్రమంలో ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వడిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో గణితశాస్త్ర దినోత్సవ వేడుక

తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 20: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట్ స్వయం ప్రతిపత్తి గల కళాశాల లో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో ప్రిన్సిపాల్ ప్రొపెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవంఘనంగా నిర్వహించారు విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..శ్రీనివాస రామానుజ న్ పుట్టిన రోజును గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపు కుంటామని అయనకడు పేదరికం లో పుట్టి ఉన్నత స్థానానికి చేరారని,భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు.ఆయన సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు.గణిత శాస్త్ర విభాగం అధిపతి ఆర్.రుద్రాణి మాట్లాడుతూ రామానుజన్ జీవిత విశేషాలను తెలియజేస్తూ ఆయన సాధించిన ఘనత,గణిత శాస్త్రం లో అయన స్థాయి ఇంగ్లాండ్ దేశం వరకు ఎలా వ్యాప్తిచిందో వివరిం చారు.వైస్ ప్రిన్సిపాల్ డా.బి.సత్యా నారాయణ మాట్లాడుతూ...భూమి మీదజీవం ఉన్నతవరకు శ్రీనివాసరామా నుజన్ పరిశోధన ఫలాలు మానవాళికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ సందర్బంగా విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి,విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. గణిత శాస్త్ర ప్రాముఖ్యతనుగురించి విద్యార్థులు ఇమ్రాన్,గణేష్,నవ్య,అజయ్ ల వివరణ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్,డా.కె. .సత్యనారాయణ, కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ ఎస్ .కమలాకర్, స్టాఫ్ సెక్రటరీ డా.ఎం.సోమయ్య, డా.రాంబాబు, రహీముద్దీన్, డా.రాజీరు,డా .బి.గాయత్రి, డా.డి.సంధ్య,ఎస్. రజిత,డా. పూర్ణచందర్, వీరన్న,గ్లోరీ,మాధవి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

**• ప్రజా సంఘాల ఆధ్వర్యంలోరోడ్డుపై ప్ల కార్డులతో నిరసన • తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ • భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**

తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్20: భారత పార్లమెంటు రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ షాద్నగర్ పట్టణంలోని ముఖ్య కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి తెలంగాణ రైతు సంఘం సిఐటియు భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల్ని అవమానించడమేనని అన్నారు.సామాజిక న్యాయం కోరుకునే వారందరికీ స్ఫూర్తి ప్రదాతైన డా. బిఆర్ అంబేద్కర్ ను అవమానించడం బిజెపి, ఆర్ ఎస్ఎస్ కు సంబంధించిన నాయకులు, మంత్రులుకు పరిపాటిగా మారిందన్నారు. బాధ్యతమైన హోదాలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో "అంబేద్కర్, అంబేద్కర్, అంటూ హేలనగా మాట్లాడిన అమీత్ షాను కేంద్ర మంత్రిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీను నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు భుజంగారెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భారత విద్యార్థి ప్రదర్శన ఎస్ఎఫ్ఐ నాయకులు కావలి రాజు మైలారం జంగయ్య. ముఖిత్ కృష్ణయ్య నాయకులు. కుర్మయ్య మహమ్మద్ బాబు బాలు నాని. ఎండి సబీజ్. ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ కక్షతో ప్రశ్నించే గొంతులపై పెట్టే అక్రమ కేసులు న్యాయస్థానాల్లో నిలబడవు

- ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలను, ఐటి కంపెనీలను తీసుకువచ్చి హైదరాబాద్ నగర ఇమేజ్‌ని పెంచింది కేటీఆర్
- ఏడాదికాలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై మూర?ంగా అనేక ఆరోపణలు చేసింది ఒక్కటి నిరూపించలేదు
- మాజీ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ తొర్రూర్ మాజీ జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)డిసెంబర్ 20:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచలేక ప్రజాక్షేత్రంలో వస్తున్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టిని మళ్లించాలన్న ఉద్దేశంతో గత సంవత్సర కాలంగా కేటీఆర్ పై డ్రగ్స్ కేసు అని ఒకసారి జన్వాడ ఫామ్ హౌస్ కేసు అని ఇంకోసారి నిన్న లగచర్ల రైతుల ఉద్యమ కేసులో ఇరికించాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వార్థపూరిత రాజకీయ లబ్ధి కోసమే తప్ప ఏ ఒక్క ఆరోపణ ను రుజువు చేయలేదని మాజీ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు మాజీ జెడ్పిటిసి, భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు మంగళపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో విమర్శించారు. మంగళపల్లి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కేటీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను పెంచేందుకు పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అంతర్జాతీయంగా పెట్టుబడులు రాబట్టేందుకు ఈ ఫార్ములా రేస్ నిర్వహించి అందుకోసం 55 కోట్లు చెల్లించగా ఈ మొత్తం ముట్టినట్లు కూడా ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా వెల్లడించింది అని తెలిపారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫార్మా రేసులో ఏదో అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణ చేసి కేటీఆర్ పై కేసు నమోదు చేయించడం ఆయన దివాలా కోరు రాజకీయానికి నిదర్శనమన్నారు. ఈ ఫార్ములా రేస్ అంశం అసెంబ్లీలో చర్చిద్దామని బిఆర్ఎస్ శాసనసభాపక్షం స్పీకర్ ని వాయిదా తీర్మానం కోరితే ప్రభుత్వం చర్చకు రాకుండా పారిపోయిందన్నారు. 14 సంవత్సరాల పాటు పోరాటం చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో నిర్బంధాలు అణిచివేతలను ఎదుర్కొన్న కేటీఆర్ ను బిఆర్ఎస్ నాయకత్వాన్ని అక్రమ కేసులతోని భయపెట్టలేరని తెలిపారు. ప్రభుత్వ%శీ% పాలనా పరమైన వైఫల్యాలనుండి ప్రజల దృష్టిని మళ్లించే డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా ఇటువంటి కుట్రపూరితమైన కేసులకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ఇటువంటి కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మేలు చేయవన్నారు. కేటీఆర్ పై వ్యక్తిగత కక్షతో ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే విజ్ఞులైన తెలంగాణ సమాజం హర్షించదన్నారు. కేటీఆర్ తో పాటు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నేతలపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేధావులు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు ఇటువంటి కక్షపూరిత చర్యలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రజల దృష్టి మళ్లించేందుకు పెట్టిన కేసులను ఉపసంహరించుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## దంతాలపల్లి ఏపీజీవీబీ ఖాతాదారులకు ముఖ్య గమనిక

- బి. మంగేష్ కుమార్, బ్రాంచ్ మేనేజర్,ఏపీజీవీబీ దంతాలపల్లి

**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 20:** తెలంగాణలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు సంబంధించిన 493 శాఖలు జనవరి 1 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు నందు విలీనం చేయబడుచున్నవి. దీనికి సంబంధించి సాంకేతిక కార్యక్రమాల వలన డిసెంబర్ 28 నుండి 31 వ తారీకు వరకు బ్యాంకు సేవల నందు అంతరాయం ఏర్పడుచున్నది. ఖాతాదారులు ఎవరు ఆందోళన చెందకుండా ముఖ్యమైన పనులు ఉంటే 27 తారీకు లోపే పూర్తి చేసుకోవాలి అని ఖాతాదారులను కోరుతున్నాం. IFSC కోడ్ మార్పును గమనించగలరు. వివరాలను బ్రాంచిన సంప్రదించి తెలుసుకోగలరు.

## పేదల కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్ 20:** మండల కేంద్రం పాపయ్యపేట గ్రామంలో అధికారులు నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ సర్వేలో ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో 6 గ్యారంటీ హామీల్లో భాగం గా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ఇంటింటి సర్వే అధికారులు నిర్వహిస్తున్నారని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సారధ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని గ్రామాల్లో కి వచ్చే సర్వే అధికారులకు సహకరించి దరఖాస్తు దారులందరూ అధికారుల వద్ద ఉన్నయాప్ లో వారి వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్.సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు.చెన్నారావుపేట మండల మైనార్టీ అధ్యక్షుడు అమీర్.ఉప్పరి వీరస్వామి.తాళ్ల సమ్మయ్య.మండల రవి.మాజీ వార్డు మెంబర్ మేడి సంతోష్ కాంగ్రెస్ యూత్ నాయకులు సాయి. వినోద్.అబ్బదాసి సుధాకర్.మొర్రి వీరస్వామి. కన్నం సమ్మయ్య.కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చెరువును సర్వే చేయించి ఆక్రమణకు గురైన భూమిని స్వాధీన పరచుకోవాలి

- బీఆర్ఎస్ ఎస్టి సెల్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్
- ఎస్ఆర్ఎస్పి డిఈ కార్యాలయంలో వినతి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 20:** తొర్రూర్ పెద్ద చెరువును సర్వే చేయించి ఆక్రమణకు గురయిన భూమిని స్వాధీన పరుచుకోవాలని, మళ్లీ ఆక్రమణకు గురికాకుండా సరిహద్దులు ఏర్పాటు చేయాలని, ఆక్రమించి బిల్డింగులు నిర్మించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఎస్టీ సెల్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు పెద్ద చెరువు (ఊర చెరువు) ను సర్వే చేయించి ఆక్రమణకు గురికాకుండా చూడాలని ఎస్సారెస్పీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ చెరువు విస్తీర్ణం ఎంతో సరిహద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంతకుముందు చెరువు స్థలాన్ని ఆక్రమించి బిల్డింగులు నిర్మించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చెయ్యాలి

- జాతీయ మాల మహానాడు నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్
- అంబేద్కర్ సెంటర్లో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 20:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.శుక్ర వారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం డా,,బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రధాన రహదారిపై, జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో,కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం కారం ప్రశాంత్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానపరచడం రాజ్యాంగాన్ని కించపరచడమే నని ఆయనమాట్లాడిన ఈ మాటల వెనుక రాజ్యాంగాన్ని మారుస్తారని అనుమానం ఉందని దీనిపై వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి కేంద్రహోంమంత్రి పదవి నుండి వెంటనే అమిత్ షా ను బర్తరఫ్ చేసి,క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టడం జరుగుతుందనిహెచ్చరించారు.భారత సుప్రీం కోర్టు వెంటనే అమిత్ షాపై ఎస్సీ అండ్ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ.మాల మహానాడు మండల మీడియా ఇంచార్జ్ మండలి శ్రీకాంత్. మాల మహానాడు మండలయువ నాయకులు ఆసోద ప్రవీణ్. రావిరాల గ్రామ అధ్యక్షులు ఆరే ఐలయ్య మండలం లోని మాలలు దళిత సంఘాల నాయకులు సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించొద్దు

- డీఎస్పీ క్రిష్ణ కిషోర్, తొర్రూరు



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 20:** పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు వ్యహరించవద్దని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం రోజు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ రోజు మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న డీఎస్పీ కి, సిఐ జగదీష్, ఎస్ఐ రాజు, ASI చందర్ మొక్కలను అందజేసి స్వాగతం పలకగా, ముందుగా డీఎస్పీ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా డీఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను డీఎస్పీ పరిశీలించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని తెలిపారు.అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు అలాగే డ్యూటీలో ప్రతిభ కనబర్చిన జన్నయ, స్వాతి, గణేష్ లకు రివార్డ్ అందించారు. ఈ తనిఖీల్లో తొర్రూరు సిఐ రాజు ఎస్ఐ దంతాలపల్లి తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో మానిటరింగ్ టీం అబ్జర్వేషన్



**తొలిఅక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్ 20:** మండల కేంద్రంలో అమీనాబాద్ మోడల్ స్కూల్లోపాఠశాల మానిట రింగ్ టీం అధ్యాపకులసామర్థ్యాలు మరియు టీచింగ్ ప్లానింగ్ తోపాటు విద్యార్థులకు నూతన విద్యా విధానంలో బోధించే పలు అంశాల పైన అమీనాబాద్ పాఠశాలను మానిటరింగ్ టీం కమిటీ మెంబర్స్ (ప్రణయ్.కుమార్,పి.సునీత,ఎస్.సునీత)పరిశీలన చేయడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థుల సి సి రిజిస్టర్ మరియు క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేసి వివిధ సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సి.హెచ్.జ్యోతి నిశాలువాతో సన్మానించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బడుగు బలహీన వర్గాల ఎమ్మెల్యే పై బీఆర్ఎస్ కుట్రలు

- బేడీలు వేసుకుని శాసనసభకు వచ్చారని చూయించానే తప్ప విమర్శించలేదు
- పనిగట్టుకుని వెనుకబడిన వర్గాల ఎమ్మెల్యే పై కుట్రలు కు దారి
- తప్పుడు ప్రచారం చేయడం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మానుకోవాలి.
- శాసనసభ నిబంధనలకు కట్టుబడి నేను ఉన్నాను
- అసత్య ప్రచారాలు చేయడు మానుకోవాలి.. ప్రజలందరూ గమనిస్తున్నారు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 20:** బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేనైన తనపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బేడీలు వేసుకుని వస్తున్న విషయాన్ని చూయించానే తప్ప ఎలాంటి ఆరోపణలు తాను చేయలేదని వివరించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేపర్లు వేసేందుకు రాగా తాను మధ్యలో కల్పించుకొని పేపర్లను చూపించాను తప్ప స్పీకర్ పై కాదని తెలిపారు. తాను శాసనసభ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నానే తప్ప స్పీకర్ పై తాను ఎలాంటి పేపర్లను విసిరే లేదని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పనిగట్టుకుని తప్పుగా చిత్రీకరిస్తూ బడుగు బలహీన వర్గాల ఎమ్మెల్యే నైన తనను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన పనులను మాత్రమే చూపించానే తప్ప మరొకటి కాదని.. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై తప్పుగా చిత్రీకరిస్తూ తనను మానసిక వేదనకు గురి చేస్తున్నారని వాపోయారు. శాసనసభ స్పీకర్ అంటే తనకు ఎంతో గౌరవం అని శాసనసభ్యులు అంటే ఎంతో మర్యాద అని అలాంటి యువకులపై తాను ఇలా ప్రవర్తిస్తానా అంటే మీరు నమ్ముతారా అని అన్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణ శాసనసభలో జరిగిన అంశంపై తెలంగాణ ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని వివరించారు.

## ఏసిపినీ కలిసిన తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్20:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలకపాత్రనీ జర్నలిస్టులు పోషిస్తున్నారని నర్సంపేట ఏసిపి వి.కిరణ్ కుమార్ అన్నారు.నర్సంపేట ఏసిపి వి.కిరణ్ కుమార్ ని శుక్రవారం ఏసిపి కార్యాలయంలో తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు మర్యాదపూర్వకంగా కలిశారు.

